# గుండెలు మార్చబడును

రచయిత: జంధ్యాల.

డాక్టర్ మధు హాస్పిటల్‌లో 'ఇచ్చట గుండెలు మార్చబడును' అని బోర్డు తగిలిస్తుండగా వాళ్ల మావయ్య గోవిందయ్యకి తాను ఏడుగురికి గుండె మార్పిడి ఆపరేషన్లు చేశానని అందులో ఆరుగురు మహా భేషుగ్గా వున్నారని చెప్తాడు. గోవిందయ్య తనకి వాంతులవుతున్నాయి అని చెబుతుండగా పెద్దవాడికి విరేచనం కాలేదని మందు ఇమ్మని మళ్లీ వస్తాడు. మందు తీసుకెళ్తాడు.

హాయిగా దగ్గు, పడిశానికి మందు ఇచ్చుకో ఈ గుండె మార్పిళ్లు చెయ్యడం ఏమీ బావుండలేదని ఓ సలహా చెప్పి గోవిందయ్య వెళ్లిపోతుండగా రామచంద్రమూర్తి వయ్యారంగా హొయలు ఒలకబోస్తూ వస్తాడు. మధు 'రామచంద్రమూర్తిగారూ!' అని పిలిస్తే 'అయ్యో! నేను 'రమ'నండి. నిన్న గుండె ఆపరేషన్ జరిగిన దగ్గర్నించీ చాలా హాయిగా వుందని చెప్తాడు.

మళ్లీ మళ్లీ వచ్చి విరేచనం కాలేదని మందు తీసుకెళ్తాడు.
రామచంద్రమూర్తి తన పేరు 'రమ' అని చెప్పిందగ్గర్నించీ గోవిందయ్య రమ తనకి సొంతం అన్నట్టుగా ప్రవర్తిస్తుంటాడు.

కుక్కుటేశ్వర రావు అనే ఓ 50 ఏళ్ల వ్యక్తి పాక్కుంటూ, దేక్కుంటూ చిన్నపిల్లవాడి చేష్టలు చేస్తూ వుంటే రమ (రామచంద్రం) ఆ పిల్లవాడ్ని సముదాయిస్తుంది. అది గోవిందయ్యకి నచ్చదు. ఓ చిన్నపిల్లవాడి గుండె ఈ పెద్దాయనకి పెట్టి ఆపరేషన్ చేసినట్టుగా గుర్తొస్తుంది మధుకి. కంగారు పడతాడు. కుక్కుటేశ్వర రావు ఏడుస్తుంటే మళ్లీ మీ గుండె తెచ్చి మీకు ఆపరేషన్ చేస్తాను, ఊరుకోమంటాడు.

2- గోవిందయ్య గోల ఎక్కువై పోతుంది. తానో నవయువకుడిలా రమాదేవితో సరాగాలు, ముద్దుమాటలు ఎక్కువైతే అసలే చికాగ్గా ఉన్న మధు విసుక్కుంటాడు. మళ్ళీ మళ్ళా అతి విరేచనం మందు కోసం వస్తే మధు కిరసనాయిలు తీసుకొచ్చి మళ్ళీకొచ్చి మొత్తం తాగెయ్యమను మీ ఆవిడని అని చెప్తాడు.

పిల్లాడిని లోపల ఆడిస్తానని రమ కుక్కుటేశ్వరరావుని తీసుకొని లోపల కెడుతుంటే గోవిందయ్య కూడా వాళ్ళతో వెళ్తాడు. నరసింహమూర్తి అనే ఆయన వచ్చి తన భార్య రమ అన్ని మగాడి వేషాలు వేస్తోందనీ, సిగరెట్టు తాగడం, ఆడపిల్లల వంక చూడటం, గడ్డం చేసుకోవడం లాంటివి చేస్తోందని, నా పాంటూ, చొక్కా వేసుకొని తయారయిందని విచ్చినంత పనిచేస్తాడు. విరుచుకు పడిపోతాడు. లోపల్నించి రమ వస్తానే పడిపోయివున్న నరసింహా మూర్తిని తన ఒళ్ళోకి తీసుకొని నా భర్తని బ్రతికించండి డాక్టరు గారూ అని ఏడుస్తుంది.

వెనగ్గా వచ్చిన గోవిందయ్యకి ఈయనే నాభర్త అని చెప్తుంది. విషయం తెలిసిన గోవిందయ్య పరాయి వాడి భార్య నాకు చెల్లెలు లాంటిదంటాడు. నరసింహమూర్తి రామచంద్రమూర్తిని చూసి ముష్టి నా భార్యవేమిటి అని కేక లేస్తాడు. మధు ఆ పొరబాటు తన వల్లే జరిగిందని సరిచేస్తాను అంటాడు. రేపు సాయంకాలం లోపల ఏమైనా సరే మా ఆవిడ గుండె మా ఆవిడకి పెట్టక పోతేనా... అని నరసింహ మూర్తి బెదిరిస్తుంటే కోటేశ్వరరావు అనే ధనికుడు గుడ్డివాడిలా అడుక్కుంటూ వస్తాడు. గోవిందయ్య నరసింహ మూర్తికి ఆ కోటేశ్వరుడు అలా అడుక్కోవడం చూసి మధుని అడిగితే మధు ఆయనక్కూడా ఆపరేషన్ చేసానని చెప్తాడు.

తగుదునవన్నా అని ప్రతి వ్యవహారానికీ తయారవ కూడదని మందలిస్తాడు నరసింహామూర్తి. రామచంద్రమూర్తి 'ఏమండీ' అంటూ రమలాగ నరసింహామూర్తి వెంటబడుతుంది. నరసింహామూర్తి వెంట రమ వెడుతుంటే చూసి కాస్త ఈ కుక్కుటేశ్వరరావుని కూడా ఇంట్లో ఉంచమని రమ అడుగుతుంది. దాంతో విసుక్కున్న నరసింహామూర్తి మా పక్కింటి దేవయ్యగారి అబ్బాయికి ఆపరేషన్ చేస్తే వాడేమో రెండేళ్ళ వాడే అయినా బూతు మాటలు మాట్లాడుతూ, చుట్ట కాలుస్తున్నాడు. కాసేపాగితే నీ మీదకి రాగలడు జాగ్రత్త అని చెప్పి నరసింహామూర్తి వెళ్ళిపోయాడు.

నిన్న ఆపరేషన్ కి ముందు లైట్లు పెట్టకే గుండెలన్నీ తారుమారు అయి ఉండాలి. అందుకే ఇంత విపరీతం జరిగిందని గోవిందయ్యతో చెప్పుకొని వాపోతాడు డాక్టరు మధు.

మళ్ళీ వచ్చి పెద్దదార విరేచనం, జారలేదు అని చెప్పి వెళ్ళిపోతాడు మధు తన వాంతులకిచ్చిన మాత్ర తిరిగి ఇచ్చేస్తాడు గోవిందయ్య గుండె ఆపరేషన్లు, మెదడు ఆపరేషన్లు లాంటి వాటి జోలికి పోకు అంటూ సలహా ఇచ్చి వెళ్ళిపోతూ వెనక్కి వచ్చి నరసింహామూర్తి గారు చెప్పిన దేవయ్య గారి మనుమలను కాంటా.. వస్తున్నారేయ్ అని చెప్తాడు.

మధు గుండెలు మార్చబడును అన్న బోర్డులో ఉన్న 'గుండెలు' అన్న మాటని 'గుర్దేలు' గా మార్చేస్తాడు.